వస్తూన్న మనిషిని గమనించి, సర్దుకుని నిలుచున్నారు మాష్టారు. కంగారు, భయం, ఆందోళనలాంటి భావాలు తనలో ప్రవేశించకుండా జాగ్రత్తపడి, ప్రశాంత గంభీరవదనంతో నిశ్చలంగా నిలబడ్డారు.

తెల్లబట్టల వల్ల ఎమ్మెల్యే తిన్నగా మాష్టారి దగ్గరకొచ్చాడు.

ఆయన కళ్లల్లోకి సూటిగాచూసాడు.

చటుక్కున వంగి, ఆయన, చేతులందుకుని, కళ్లకద్దుకున్నాడు.

విస్తుపోయారు మాష్టారు.

"మాష్టారూ- నిజంగా మేము అదృష్టవంతులమండీ. ఇన్నాళ్లకి మా అబ్బాయికి సరయిన మాష్టారుదొరికారు" అన్నాడు ఆనందంగా.

బొమ్మలా తెల్లబోయి చూస్తున్నారు మాష్టారు.

"ఆశ్చర్యంగావుందా మాష్టారూ- నిజమేలెండి. అసలు మా రాజకీయనాయకులంటేనే అందరికీ ఓ విధమయిన భయమూ, ఇతర దురభిప్రాయాలూ వుంటాయి. మాపిల్లల్ని ఎవ్వరైనా ఏమయినా అంటే కయ్యానికి కాలుదువ్వుతామేమోనని భయపడుతుంటారంతా అనవసరంగా. కాని, మేమూమనుషులమేగా మాష్టారూ; మాకూ మాపిల్లలు బుద్ధిమంతులవ్వాలనే వుంటుంది- కానీ దొంగలుగా, జూదగాళ్లగా, దేశద్రోహులుగా తయారవ్వాలని వుండదుగా వాళ్లుమంచి పిల్లలుగా తయారవడానికి ఎవరు సహకరించి ప్రయత్నించినా మేము వాళ్లకి ఆజన్మాంతం కృతజ్ఞులమయ్యేవుంటాం."

—మాష్టారికళ్లల్లో నీళ్లుతిరిగాయి. గొంతుపెగల్లేదు. ఎమ్మెల్యేగారంటే మంచి గౌరవభావం కలిగింది. అప్రయత్నంగానే చేతులెత్తి నమస్కరించారు. "నేను నమ్మలేకపోతున్నానండీ. ఇది.... కలా........ నిజమా?!.... అనిమాత్రం అనగలిగారు.

ఎత్తుతూన్న ఆయనచేతుల్నిమధ్యలోనే అందుకున్నఎమ్మెల్యేగారు. "ఛఛ- మీరు నాకునమస్కరించడమేమిటి? తప్పుతప్పు. నాకూ గురుతు

